
'సారీ సార్! మీరు వెయ్యి చెప్పినా, లక్ష చెప్పినా, నా మనసు మారదు! ఇక నేనాయనతో కాపురం చెయ్యలేను! ఆయనకు నాకన్నా వాళ్ళ వాళ్ళే ఎక్కువ!"

# దారి చూపిన అంధుడు

టి.ఎస్.జగన్మోహన్

'చూసేరా ఆ మాటతీరు! పెళ్ళయి ఇన్నేళ్ళేయినా, నా వాళ్ళని తన వాళ్ళుగా చూడలేని ఆ మనిషి, నాకవసరం లేదు! యస్! నా వాళ్ళే నాకెక్కువ! నా కన్నతల్లి నుంచీ, నా తోడబుట్టిన వాళ్ళ నుంచీ, నన్ను విడదీసే ఏ ప్రయత్నాన్నీ నేను భరించలేను! ఏ వ్యక్తినీ నేను క్షమించలేను!" -



ఖచ్చితంగా చెప్పేసేడు చంద్రం. పద్మ గోళ్ళకేసి చూసుకుంటూంటే, చంద్రం అరచేతిలోని రేఖలకేసి చూసుకోసాగాడు, చెప్పాల్సింది చెప్పేసేక. శంకర్రావు ఆ ఉభయుల వంకా మార్చి మార్చి నిశితంగా చూసేడు. ఇద్దరి మొహాలు కఠిన శిలల్లా ఉన్నాయి. ఓ క్షణ కాలం అనంతరం, శంకర్రావు గంభీర స్వరంతో చెప్పడం ఆరంభించేడు-

"కుటుంబ వ్యవస్థ అనేది అతి ప్రాచీనమైంది. కాలం ఎంత మారినా, ఎవరెన్ని 'ప్రయోగాలు' చేసినా, దానికి ఎవరూ ప్రత్యామ్నాయాన్ని చూపించలేకపోతున్నారు. ప్రతీ వ్యవస్థలో ఉన్నట్లే కుటుంబ వ్యవస్థలోనూ, కొన్ని లోపాలున్నమాట వాస్తవం! అది సహజం కూడా!" - అంటూ ఓ పొడి దగ్గు దగ్గి - "పోనీ, ఓ ఆర్నెల్లు ట్రై చేయండి! మీరు కలసి ఉండగలిగితే సరి! అందుకు వీలు కాకపోతే, మీ ఇద్దరికీ విడాకులిప్పిస్తాను! ఏమంటారు?" అన్నాడు.

శంకర్రావు ఇలా తన మాటలు ముగించగానే, వెంటనే ఆ ఉభయులూ, ఒకేసారి తమ వ్యతిరేకతను వ్యక్తం చేయబోయేరు. శంకర్రావు చేయెత్తి వారిస్తూ "నో ఆర్గ్యుమెంట్స్, ప్లీజ్!" - అన్నాడు కాస్త కటువుగా. ఒక నిమిషం, ఆ దంపతుల మధ్య మౌనం రాజ్యమేలింది. పద్మ సాభిప్రాయంగా చంద్రం కేసి చూడగా, అతను 'సరే!' - అన్నట్లు తలపంకించేడు. ఆ భార్యభర్తల తీరు చూసి శంకర్రావు గుంభనంగా నవ్వుకున్నాడు.

"ఓ.కే! మీ మాటలు కాదనడమెందుకు? అలాగే కానివ్వండి!" - అని ఆ ఉభయులూ ఏకకంఠంతో చెప్పి, కుర్చీల్లోంచి లేచేరు, వెళ్ళేందుకు ఉద్యుక్తులవుతూ.

* * *

కేలండర్లో ఆరు కాగితాలు చిరిగేయి. ఓ రోజు.......

ఇంటిముందు లాన్లో, శంకర్రావు పచార్లు చేస్తున్నాడు. గేటు ముందు స్కూటర్ ఆగింది. చంద్రం దంపతులు లోనికి వస్తూంటే "రండి రండి!"- అని శంకర్రావు వారిని సాదరంగా ఆహ్వానించేడు తన స్టడీరూమ్లోకి. విశాలమైన టేబుల్కు అటువైపు శంకర్రావు, ఇటువైపు ఆ దంపతులూ ఆసీనులయ్యేరు. పద్మ ముందుగా సంభాషణకి ఉపక్రమించింది.

"ఎన్నెన్ని లొసుగులున్నా కుటుంబ వ్యవస్థ అనేది ఈ దేశంలో, ఏదో ఓ రూపంలో, అవిచ్ఛిన్నంగా కొనసాగడానికి, కారణాలేమిటో గ్రహించేను. నెల కిందట నాకు మశూచి వచ్చినప్పుడు, మా వాళ్ళు..... అదే మా అత్తగారూ, ఆడబడుచులూ చేసిన సేవల్ని నేను జీవితాంతం మర్చిపోలేను. అంతకు మునుపు, నేను వాళ్ళనన్న మాటలేవీ వాళ్ళు మనసులో పెట్టుకోకుండా, నన్ను కంటికి రెప్పలా చూసుకొని, ఓ మనిషిని చేసేరు. నేను మంచం దిగలేని పరిస్థితిలో ఉంటే, మా మరిదిగారే, మా బుజ్జికి లాలపోసి, జోలపాడి, నిద్దురపుచ్చేవారు, తనకి కాలేజీకి టైమైపోతున్నా. బుజ్జిగాడికి అతని దగ్గర చాలా చనువు ఏర్పడింది!" అంటూ చెప్పడం క్షణకాలం ఆపింది పద్మ. ఆమె మొహంలో విషాదచ్ఛాయలు అలుముకున్నాయి. తను తొందరపడి వాళ్ళనన్న మాటలు గుర్తుకి రాగా, ఆమె గద్గద స్వరంతో పునః ప్రారంభించింది.

"ఎనభై ఏళ్ళు పైబడ్డ పండుటాకు మా అత్తగారు. మా ఆడబడుచులు అవివాహితులు, అంతగా చదువుకోలేదు కూడా. మా మరిదిగారింకా కాలేజీ విద్యార్థి! - వీళ్ళకి మంచి మనసుంది తప్ప, పైసా ఆదాయం లేదు! వాళ్ళు మా మీద ఆర్థికంగా ఆధారపడ్డం సహజం! అలాంటి వాళ్ళని మా పాలిటి గుదిబండలుగా భావించడం, నా కునంస్కారానికి చిహ్నం! మీరిచ్చిన ఆర్నెల్ల గడువూ, ఆ సమయంలోనే వచ్చిన మశూచీ - నాకు మనుషుల విలువను తెలిపేయి. తప్పుదిద్దుకునేలా, నాకు దోవ చూపించి, ఎంతో పుణ్యం కట్టుకున్నారు. చాలా థేంక్స్!" అంది పద్మ సిగ్గుతో నేల చూపులు చూస్తూ.

"కుటుంబ వ్యవస్థ నాశనాన్ని కోరుకుంటూ, దానికి ఇతోధికంగా తోడ్పడుతూన్న చాలామంది ఆధునిక యువతుల వంటిదే పద్మ కూడా అని భ్రమించేను. నా అభిప్రాయం తప్పని ఋజువైంది. తను ఆధునిక స్త్రీలలా సెల్ఫ్ సెంటర్డ్ కాదు! తనకి సాటి మనుషుల ప్రేమ కావాలి. ఆ ప్రేమకు ప్రతిస్పందించే సున్నిత హృదయం ఆమెకుంది. ఓ కుటుంబ సమస్యను కోర్టుకీడ్చి, విడాకులతో పరిష్కరించుకోవాలన్న వెర్రి ఆలోచన, తనకేకాదూ, 'సోషియాలజీ' లెక్చరర్నైన నాకు.. నాక్కూడా వచ్చినందుకెంతో సిగ్గుపడుతున్నాను! నాతో బతుకు పంచుకోనేందుకొచ్చిన సాటి మనిషిని అర్థం చేసుకోవడంలో, వెనకబడ్డం వల్లే ఈ పొరపాటు జరిగింది. మార్కుల కోసమో, జాబ్ కోసమో, నేను సోషియాలజీని అధ్యయనం చెయ్యకపోవడం వల్ల, కుటుంబాలు చీలిపోకూడదనీ, నా దేశం 'అమెరికా'లా కాకూడదనీ కోరుకునేవాణ్ణి! నా కోరిక నెరవేరింది. దేముళ్ళా మాకు సాయపడ్డందుకు మెనీ మెనీ థేంక్స్!" - అంటూ సాభిప్రాయంగా భార్య మొహం కేసి చూసేడు చంద్రం.

పద్మ బేగ్లోంచీ 'శ్రీరామ పంచాయతం' వెండి విగ్రహంతో పాటు, ఫీజు ఉంచిన ఓ కవర్ని కూడా శంకర్రావు ముందుంచింది. శంకర్రావు ఆ విగ్రహాన్ని మాత్రం గ్రహిస్తూ, కవరులోనున్న ఫీజుని మృదువుగా తిరస్కరించేడు. ఆపై - "ఓ కుటుంబం చీలిపోకుండా, ఓ ముసలి తల్లి తన శేష జీవితమంతా అశాంతితో బాధపడి మరణించకుండా నాకు చేతనైంది నేను చేసేను. దట్సాల్!" - అంటూ ఆ విగ్రహాన్ని భక్తి పూర్వకంగా ఫాల భాగానికి తాకించుకున్నాడు. " మీరేమైనా అనండి! ఇదంతా మీ చలువే!" - అన్నారు చంద్రం దంపతులు కుర్చీల్లోంచి లేచి వెళ్ళడానికి ఉద్యుక్తులవుతూ. "నో! నో! ఆర్నెల్ల గడువిస్తూ దంపతులు మళ్ళీ కలిసేందుకు ఓ

"అవకాశాన్నిచ్చిన భారతీయ విడాకుల చట్టపు చలువ ఇదంతా!" అంటూ చిరునవ్వు నవ్వేడు శంకర్రావు, ఆ దంపతులను గేటుదాకా సాగనంపుతూ. వాళ్ళిద్దరూ స్కూటరెక్కేరు.

స్కూటర్ ఝూమ్మని ముమ్ముందుకు దూసుకుపోయింది. ధూళి మేఘాలు సృష్టిస్తూ సంతృప్తినిండిన హృదయంతో మళ్ళీ స్టడీరూములోకి అడుగుపెట్టిన శంకర్రావు దృష్టి టేబుల్ మీదనున్న 'శ్రీరామపంచాయతం' విగ్రహం మీద పడింది. రాముని సరసన ఒద్దికగా నిల్చున్న 'జానకి'ని చూస్తూంటే గుండెల్లో ఎక్కడో కలుక్కుమంది. ఆ 'జానకి' నుంచీ 'ధృవ' నక్షత్రంలా తన 'జానకి' కళ్ళముందు కదలాడింది. ఆ రోజు..... ఆ రాత్రి......

* * *

అతని శోభనం రాత్రి! పాలగ్లాసుతో గదిలోకి అడుగుపెట్టిన జానకి ఆ గ్లాసును టీపాయ్ మీద ఉంచుతూ - "మనం మీ వాళ్ళందరితో కలిసి ఉండాలా? వేరు పడితేనే మనం కాస్త సుఖపడేది!" - అంది శంకర్రావు మొహంలో ఫీలింగ్స్‌ని చదవడానికి ప్రయత్నం చేస్తూ.

ఒక్క క్షణం!!!


శంకర్రావు భార్య మొహంలోకి సునిశితంగా చూసేడు. అంతే! మరుక్షణం, విసవిసా నడిచి, తలుపు దగ్గరికి వెళ్ళి, తలుపులు బార్లా తీసేసి, బయటికెటో వెళ్ళిపోయేడు. నిర్ఘాంతపోయింది జానకి.

ఆ రాత్రి....... ఆ క్షణం తర్వాత, మళ్ళీ శంకర్రావు జానకి మొహం చూడలేదు. అత్తామామలు వచ్చేరు. బ్రతిమాలేరు. కళ్ళనీళ్ళు పెట్టుకున్నారు. కాళ్ళు పట్టుకోబోయేరు. అతను కరగలేదు. కనీసం, పెదవి విప్పి ఆ రాత్రి జరిగిన సంఘటన గురించైనా అతను వాళ్ళకేమీ చెప్పలేదు.

ఆ తర్వాత..... తర్వాత జానకి చాలా ఉత్తరాలు రాసింది. ఆ ఉత్తరాలలో ఏముందో ఆమెకూ, ఆ దేముడికే తెలియాలి! శంకర్రావు ఆ ఉత్తరాల్లో ఏముందో తెలుసుకోదల్చుకోలేదు. ఆ ఉత్తరాల్ని అతను కనీసం విప్పనైనా విప్పకుండా, నిర్దాక్షిణ్యంగా తగలబెట్టేసేడు అగ్గిపుల్ల గీసి.

గుమస్తా శంకర్రావు కష్టపడి చదివి క్రమంగా లాయర్ శంకర్రావుగా మారుతూన్న క్రమంలోనే, అక్కాచెల్లెళ్ళకు పెళ్ళిళ్ళు చేసేడు. తమ్ముళ్ళను చదివించి వృద్ధిలోకి తెచ్చి, ఓ ఇంటి వాళ్ళను చేసేడు. తాను మాత్రం తల్లి శత విధాలా పోరినా, మళ్ళీ పెళ్ళి మాట తలపెట్టలేదు. ఒక్క పెద్ద కొడుక్కి సంబంధించిన బెంగ మినహాయించి చివరి శ్వాస వదిలే వరకూ, సావిత్రమ్మగారి జీవితం ప్రశాంతంగానే ముగిసిపోయిందని నిస్సందేహంగా చెప్పొచ్చు!

* * *



ఆ రాత్రి.. ఆ క్షణం తర్వాత, మళ్ళీ శంకర్రావు జానకి మొహం చూడలేదు. అత్తామామలు వచ్చేరు. బ్రతిమాలేరు. కళ్ళనీళ్ళు పెట్టుకున్నారు. కాళ్ళు పట్టుకోబోయేరు. అతను కరగలేదు. కనీసం, పెదవి విప్పి ఆ రాత్రి జరిగిన సంఘటన గురించైనా అతను వాళ్ళకేమీ చెప్పలేదు. శంకర్రావుకు జానకి చాలా ఉత్తరాలు రాసింది. ఆ ఉత్తరాలలో ఏముందో ఆమెకూ, ఆ దేముడికే తెలియాలి!

శంకర్రావు ఆ ఉత్తరాల్లో ఏముందో తెలుసుకోదల్చుకోలేదు. ఆ ఉత్తరాల్ని అతను కనీసం విప్పనైనా విప్పకుండా, నిర్దాక్షిణ్యంగా తగలబెట్టేసేడు అగ్గిపుల్ల గీసి..!

"భారతీయ విడాకుల చట్టం భార్యాభర్తలకి ఆర్నెల్ల గడువు అంటూ ఓ అవకాశం ఇచ్చిన మాట సరే! తను..... తనెందుకలా జానకికి మరో అవకాశం ఇవ్వలేక పోయేడు. తన తప్పు తెలుసుకొని దాన్ని సరిదిద్దుకొనేందుకు జానకికి కూడా ఒక ఛాన్స్..... ఒక్క ఛాన్స్ ఇచ్చి వుంటే బా... వుం...డే....!" గుండెల్లో మరోసారి కలుక్కుమన్న బాధ! ఆ బాధ అంతకంతకూ తీవ్రమై, గుండెల్నెవరో ఉక్కుపాదం కింద నొక్కి పెట్టినట్టయింది. కొన్ని క్షణాల అనంతరం.....

వాలు కుర్చీలో కూర్చుని, రామ పంచాయతం విగ్రహంలోని 'జానకి'నే తదేకంగా చూస్తూన్న శంకర్రావు తల ఓ పక్కకి ఒరిగిపోయింది. కొన్ని గంటలు గడిచిపోయేయి.

అయిన వారెందరున్నా, తన వారంటూ ఎవరూ లేని డెబ్బై ఏళ్ళ శంకర్రావు దాదాపు నలభై ఐదేళ్ళ కిందట, శోభనపు రాత్రి జరిగిన ఓ విషాద సంఘటనతో దాంపత్య సుఖాన్ని త్యజించి, ఒంటరిగా తాను శాశ్వతంగా కన్ను మూసేంత వరకూ మిగిలిపోయిన లాయరు శంకర్రావు.... చాలా ఏళ్ళుగా, ఎక్కడో, ఈ నగరపు మారుమూల లంకంత కొంపలో, ఏకాకిగా బతుకుతున్నాడు. ఆయనకి రెండు పూట్లా, హోటల్ నుంచీ భోజనం కేరియర్‌ను, 'పైడితల్లి' అనే బంట్రోతు తెచ్చి పెట్టి వెళ్ళిపోతూంటాడు. ఆ రోజు కూడా యథాప్రకారం భోజనం కేరియర్‌ని తెచ్చిన పైడితల్లి మరో మూడు నిముషాల తర్వాత.....

శంకర్రావు శవం దగ్గర నిల్చుని "అ....య్య...గో...రూ" అంటూ భోరున ఏడవసాగేడు.



* "నాన్నా! అమ్మ నిన్ను అర్జంటుగా రమ్మంది."

"ఖాళీ లేదురా!"

కాసేపాయాక...."నాన్నా! పక్కింటి ఆంటీ నీకు ఖాళీ దొరగ్గానే రమ్మంది."

"ఇదిగో. ఇప్పుడే బైలుదేరుతున్నాను. పదా!"

-చలపాక ప్రకాష్, విజయవాడ.

* "మన కళాశాలలో మంచి ఫలితాలు సాధించాలంటే ఏంచేయాలి?!" అడిగారు ప్రిన్సిపాల్-

"క్వొశ్చన్ పేపర్ లీక్ చేయాలి సర్!!" చెప్పాడు విద్యార్థి.

* టీచర్: ఒరే గోపీ! క్రమశిక్షణ అంటే ఏమిట్రా!?

గోపి: క్రమమైన పద్ధతిలో శిక్షించడం!

-ఎం.సాయిబాబు,

యాదగిరి పల్లి,యాదగిరిగుట్ట.

* భిక్షగాడు: అయ్యా! ఓ ఆపిల్ పండు దానం చెయ్యండి.

వ్యాపారి: ఏమిటీ!? అయిదు రూపాయల ఆపిల్ పండును బిక్షం వెయ్యాలా?!

భిక్షగాడు: రోజు కో ఆపిల్ పండు తినమని డాక్టర్ చెప్పాడు అందుకే...!? -పి.శేషంశెట్టి,నంద్యాల

* "ఏమండీ! నిన్న మీరు ఇంట్లో లేంది చూసి ఎవరో ఇంట్లో దూరి మన అబ్బాయిని చితక బాదాడండీ!" భర్త డ్యూటినుండి రాగానే చెప్పింది భార్య.

"ఇంకా నయం.నేను కూడా వుండి వుంటే నన్నుకూడా బాదే వాడేమో..." బయటికే అనేశాడు భయంగా ఆ భర్త. -డి.దశరథం, బండ లింగాపురం

* "ఆ డాక్టరుగారి దయవల్ల పోయిన నా కళ్లు తిరిగి వచ్చాయి...పంకజం! నాకు నిజంగా ఎంతో ఆనందంగా వుంది"

"అయ్యయ్యో...ఇది మీ ఇల్లు కాదండీ..."చెప్పింది పక్కింటావిడ.

-పి.వి.రమణకుమార్,

చిలకలూరిపేట

## గమనిక

పాఠక దర'హాసం' కోసం జోకులు పంపే పాఠకులు అవి తమ స్వంతమేనని విధిగా హామీ పత్రం జతచేయాలి.